# పండుగలా రజతోత్సవం

## ఎల్కతుర్తి సభకు భారీగా తరలిన పార్టీశ్రేణులు, ప్రజలు

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజలు జోరుగా, హుషారుగా బయల్దేరి వెళ్లారు. వందలాది వాహనాల్లో సభకు తరలి వెళ్లారు. ముందుగా నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. రజతోత్సవాన్ని పండుగలా జరుపుకోన్నారు.

*-సంగారెడ్డి జిల్లా టీవర్క్, నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 27*


సిర్గాపూర్ : వరంగల్ బహిరంగ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు


నిజాంపేట్: మండలకేంద్రంలో బీఆర్ఎస్ జెండను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భుపాల్‌రెడ్డి


కోహీర్ : సజ్జాపూర్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నాగల్‌గిద్ద : వరంగల్ బహిరంగ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొండాపూర్: మల్కాపూర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నేతలు


జహీరాబాద్‌లోని ఐబీ గెస్ట్ హౌజ్ వద్ద బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు


అందోల్ : జోగిపేటలో బస్సు ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్


హత్నూర : దౌల్తాబాద్ తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాల వేసి సభకు తరలివెళ్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, నాయకులు


మనూరు : ఎల్గోయి నుంచి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


చౌటకూర్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు


నారాయణఖేడ్ : తుర్కపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించి సభకు వెళ్తున్న నేతలు



జహీరాబాద్: సభకు తరలివెళ్తున్న పార్టీ శ్రేణులకు భోజన, తాగు నీటి వసతిని కల్పిస్తున్న నియోజకవర్గ నేతలు


రామచంద్రాపురం : ఆర్సీపురం లక్ష్మీగార్డెన్స్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సభకు తరలివెళ్తున్న పటాన్‌చెరు ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి


పుల్కల్ : మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


అమీన్‌పూర్ : సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు


ఝరాసంగం నుంచి బస్సులో బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు


గుమ్మడిదల: సభకు తరలి వెళ్తున్న గులాబీశ్రేణులు


వట్‌పల్లి : రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


కల్హేర్ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



కంగ్టి మండలం బోర్గి నుంచి ఎల్కతుర్తి బహిరంగసభకు తరళివెళ్తున్న నాయకులు


జిన్నారం నుంచి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


పటాన్‌చెరు రూరల్ : ఇస్నాపూర్ చౌరస్తా నుంచి బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు


పటాన్‌చెరు రూరల్ : లక్డారంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రామచంద్రాపురం : భారతీనగర్ ఎల్ఐజీలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి


కంది నుంచి సభకు బయలుదేరి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


జహీరాబాద్ : న్యాల్‌కల్ మండలం మల్గి, డప్పూర్ గ్రామాల నుంచి ప్రత్యేక బస్సులో బహిరంగ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నేతల చేరిక

జిన్నారం, ఏప్రిల్ 27 : సబ్బండ వర్గాల ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర యువత నాయకుడు వెంకటేశం గౌడ్ అన్నారు. ఆదివారం జిన్నారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కంది నవీన్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.అనంతరం సభకు తరలి వెళ్లారు. నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నీలం మోహన్, నరసింహారెడ్డి, శ్రీధర్ గౌడ్, రమేశ్, పాల్గొన్నారు.


గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ యువత నాయకుడు వెంకటేశం గౌడ్

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి, ముగ్గురికి గాయాలు

హత్నూర, ఏప్రిల్ 27 : బైక్‌ను కారు ఢీకొట్టడంతో మహిళ మృతిచెందగా, మరో ముగ్గురికి గాయాలైన సంఘటన హత్నూర మండలం దేవులపల్లి శివారులో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం అజ్జమర్రి గ్రామానికి చెందిన అమృత తన కుమారుడు కృపాకర్, కోడలు అనూష రెండేండ్ల మనువరాలుతో కలిసి బైక్‌పై దౌల్తాబాద్ వెళ్తున్నారు. అదే సమయంలో దౌల్తాబాద్ నుంచి ఎదురుగావస్తున్న కారు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో అమృత (45) అక్కడికక్కడే మృతిచెందింది. కుమారుడు కృపాకర్, కోడలు అనూష, మనువరాలికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం మేరకు సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించి, కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సుభాష్ తెలిపారు.


రాయికోడ్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండా ఎగరవేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


గుమ్మడిదల: బీఆర్ఎస్‌లో చేరిన అన్నారం గ్రామానికి చెందిన పల్నాటి రాజు, భిక్షపతిగౌడ్‌లకు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర నాయకుడు గోవర్ధన్‌రెడ్డి


గుమ్మడిదల: బొంతపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు సుంకరి శంకర్‌ముదిరాజ్ కాంగ్రెస్ కార్యకర్తలు

## కేతకీకి పోటెత్తిన భక్తజనం

ఝరాసంగం, ఏప్రిల్ 27 : అమావాస్య సందర్భంగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసింది. ఆదివారం ఆపై వేసవి సెలవులు రావడంతో స్వామివారి దర్శనానికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అమావాస్యను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా అదనపు జడ్జి కృష్ణ అర్జున్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ అప్పగారి చంద్రశేఖర్ పాటిల్, ఈవో శివరుద్రప్ప తగిన ఏర్పాట్లు చేశారు.


అదనపు జడ్జికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

## 82వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు


నల్లవల్లిలో రిలే నిరాహారదీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

గుమ్మడిదల, ఏప్రిల్ 27: మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో ఏర్పాటు కాబోతున్న డంపింగ్ యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ)ను వ్యతిరేకిస్తూ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఆదివారానికి 82వ రోజుకు చేరుకున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జేఏసీ నాయకులు రోడ్డుపై బైఠాయించి దీక్షలు చేశారు.


రాయిపల్లిలో బడి బాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

మనూరు, ఏప్రిల్ 27 : ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్యా లభిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాయిపల్లిలో బడిబాట సందర్భంగా విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు స్రవంతి, పండరి, మల్లేశం, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరిశ్రమ నుంచి విష వాయువులు విడుదల

జిన్నారం, ఏప్రిల్ 27 : వర్షం మాటున విష వాయువులు వాతావరణంలోకి విడుదల చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆం దోళన వ్యక్తం చేశారు. గడ్డపోతారం పారిశ్రామికవాడలోని లీఫార్మా పరిశ్రమ యాజమాన్యం వర్షం మాటున పెద్ద ఎత్తున వ్యర్థ విష వాయువులను ఫ్యాక్టరీ గొట్టాల ద్వారా వాతావరణంలోకి విడుదల చేయడంతో ఒక్కసారిగా దట్టమైన పొగలు కమ్ముకొని ఊపిరి తీసుకోవడంలో ఉక్కిరి బిక్కిరి చేశాయని స్థానికులు వాపోయారు. ఘటైన విష వాయువులు కండ్ల మంటలు, ముక్కు పుటలు అదిరేలా చేస్తున్నాయని, పరిశ్రమ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచు తెరలు కమ్మినట్లుగా విష వాయువులు అంతటా వ్యాపించాయన్నారు. సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమ తీరుపై పీసీబీ అధికారులు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గుర్తుతెలియని వృద్ధుడు మృతి

అమీన్‌పూర్, ఏప్రిల్ 27 : అనారోగ్యంతో రోడ్డుపై పడిఉన్న గుర్తు తెలియని ఓవృద్ధుడిని పోలీసులు గుర్తించి పటాన్‌చెరు దవాఖానలో చేర్పించగా, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అదివారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్‌పూర్ మున్సిపల్ వాణీనగర్‌లో రోడ్డుపై ఓ గుర్తు తెలియని వృద్ధుడు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఉండడాన్ని స్థానికులు గుర్తించి సమాచారం అందించడంతో దవాఖానకు తరలించాం. పరిస్థితి విషమించి వృద్ధుడు మృతి చెందాడు. ఆచూకీ కోసం ఫోన్ నంబర్ 8712656728, 8712661842 అమీన్‌పూర్ పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## విగ్రహధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

జిన్నారం, ఏప్రిల్ 27 : మండల కేంద్రంలోని తాంబేలు గుట్టపై శివుడి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ ఘటనలో బాధ్యులైన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని జిన్నారం, జంగంపేట, ఊట్ల గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా దాడికి పాల్పడిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## అక్రమ నిర్మాణాలపై కాలనీవాసుల నిరసన

రామచంద్రాపురం, ఏప్రిల్ 27 : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో ఉన్న బీమ్యాక్ సైబర్ కాలనీలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని కాలనీవాసులు నిరసన చేపట్టారు. ఫ్లకార్డులను పట్టుకొని బీమ్యాక్ కాలనీ నుంచి ప్రధాన గేట్ వరకు ర్యాలీగా తరలివచ్చి అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు నిరసన వ్యక్తం చేశారు.

## పగిలిన 'భగీరథ' పైపు.. నీరు వృథా

జిన్నారం, ఏప్రిల్ 27 : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బాలాజీ నగర్‌లో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా రోడ్డుపై పారుతుందని స్థానికులు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.


బాలాజీ నగర్‌లో పైప్లైన్ పగిలి రోడ్డుపై వృథాగా పోతున్న నీరు

## కొవ్వొత్తుల ర్యాలీ

జిన్నారం/కల్హేర్, ఏప్రిల్ 27 : పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ అన్నారు. కాజీపల్లి గ్రామస్తులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద అమరులకు నివాళులర్పించారు. కల్హేర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.